AIJRELPLS VOLUME 6, ISSUE 3 (2021, MAY/JUN) (ISSN-2456-3897)ONLINE
Anveshana's International Journal Of Research In Education, Literature, Psychology And Library Sciences

# ఎరుకల వృత్తి- సోది ఒక పరిశీలన

**మానుపాడు సత్యనారాయణ-చరవాణి: 7032031983**

Email: satyanarayanamanapadu@gmail.com

**జానపద కళల శాఖ**

**పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటి**

## ఉపోద్ఘాతం:-

పూర్వం ఎరుకల వృత్తి వేట కోసమే జీవనం గడిచినట్టుగా పురాణాలు చెపుతున్నాయి. ఏకలవ్యుని కథ ఎరుకల జాతికి సంబంధించినది."తిన్నడు" కథలో గిరిజన జీవితం స్పష్టంగా కనిపిస్తుంది. ఇలాంటి గిరిజన ఆదివాసి జీవితాలన్నీ పూర్వం నుండే పురాణ గాథల్లో కనిపిస్తూ ఉంటాయి. 18వ శతాబ్ధంలో తరిగొండ వేంగమాంబ రచించిన (శ్రీ వెంకటాచల మహత్యం) కావ్యంలో "ఎరుకత" కథలో ఎరుకల జీవితానికి సంబంధించిన శాస్త్రీయ దృక్పథం కనిపిస్తుంది. ఆ కాలంలోనే "సోది" కళలకు తరగని ఆదరణ ఉంది అనే విషయం మనకు అర్థం అవుతుంది. ఈ కథ సంఘటనలో ఎరుకత ప్రాత అద్భుతంగా కనిపిస్తుంది. ఎరుకలి జాతికి చెందిన ఆ సోది కథే చెప్పిన సోదికలకు అర్థంబంటే సన్నివేశం అద్భుతం అనిపిస్తుంది. అయితే ఎరుకల వృత్తిలో జీవనం గడుపుతున్న పరిక ముగ్గులవారు, సోది కథలు ఈ కళకు ప్రాచీన కాలం నుండి ప్రచారం చేసుకుంటు వస్తున్నారు. ఇప్పటికి పల్లెలో సోది చెప్పే కల బ్రతికే ఉంది. పూర్వం నుంచి ఇప్పటి వరకు కూడా ఆడ మగ అందం కోసం పచ్చబొట్ల రూపంలో పొడిపించుకుంటు వస్తున్నారు. ఈ పచ్చబొట్ల వల్ల శరీరానికి కళ వచ్చి అందంగా కనబడతారనే భావన వాళ్లలో ఉంటుంది. అందుకే ఈ కళ ఇప్పటికి సజీవంగానే ఉన్నట్టు కనిపిస్తుంది.

పచ్చపొడుపు కళ చిత్రకళలోని ముఖ్యాంశంగా సామాజికవేత్తలు భావించారు. ప్రపంచంలోనే అన్ని ప్రాంతాలలో కనిపించే కళ ఈ పచ్చపొడపు కళ, పచ్చబొట్లు వారనే పేరుతో ఒక కులమే ఉండడము విశేషంగా కనిపిస్తుంది.

ఈ కాలంలో ఈ పచ్చపొడుపు కళ టాట్టూ (Tattoo) కళకు ఆదరణ పెరుగుతూనే వస్తుంది. సినిమా కథ నాయకులు, టివి యాంకర్లు, పెళ్ళి కూతుర్లుకు టాట్టూ వేసే సాంప్రదాయం పెరిగిపోయింది. పచ్చపొడుపు వృత్తిగా జీవించే పరిక ముగ్గుల వారు తమ వృత్తిని ఒక వారసత్వంగా కొనసాగిస్తు వస్తున్నారు. ఈ కళతో అందం అభివృద్ధి అవుతుంది. వారు తమ తల్లిదండ్రుల, దేవతల పేర్లను పచ్చపొడుపుగా వేయించు కుంటారు. వేశ్య ప్రియుల అనున్య పేర్లతో పచ్చపొడిపించుకుంటు శాశ్వతంగా ఆస్వాదించడం వల్ల ఈ కళకు స్థిరత్వం వచ్చింది. సామాన్యంగా ఆడవారయితే తమ నుదుటిన, బుగ్గన, చేతిమీద, అరచేయి వెనుక భాగాన, చాతిమీద, వీపుమీద ఈ చిత్రకళను వేయించుకొని దానికి ఒక గొప్ప స్థానాన్ని కల్పించారు. మగవారు కూడా ఈ పచ్చ పొడిపించుకోవడంలో మినహాయింపు ఏమిలేదు. అంతేకాదు ముఖం అంతా వికృతంగా పచ్చపొడిపించుకునే తెగలు చాలానే ఉన్నాయి. పూర్వకాలంలో బంతిమీద ఎంత ఎక్కువగా పచ్చపొడిపించుకుంటారో అంత సామాజిక హెూదా వారికి ఉండేవంట.

ప్రత్యేకమైనది "ఎరుకథా వేషము" అద్భుతమైనది సోది చెప్పే కళ ఎరుక చెప్పే వారిని "కుర్రవంజి" అని కవులు పేర్కొన్నారు. వేంకటాచల మహత్మ్యం కావ్యంలోని 5వ అశ్వాసంలో "సోది చెప్పడం ఒక కళ". అది నాటకీయంగా ఉంటుంది. చెప్పించుకున్నవారు కళా హృదయులు. "ఓ సోదే కథే" ఎరుకలి సాని! నా మనసులోనే నేను తలచిన తలంపు నిజంగా" చెప్పమంటారు. అప్పుడు సోది కథే... "ఇంకొద్ది సేపట్లో పెళ్ళి పెత్తనం చేయడానికి వేంకటేశ్వరుడు పంపిన, అప్పుడు నీకు నిజం తెలుస్తుంది" అంటుంది.

జానపద వృత్తి పురాణాలలో శివుడు ఎరుకథగా మారి పార్వతి వద్దకు వస్తాడు అయిన బ్రహ్మదేవుని సోది చెప్పే పుట్లిగా, ఆరు శక్తిని ఎల్లమ్మ గద్దెగా

మల్చుకుంటాడు. నిజంగా ఎరుకలి సానిగా శివుడు సోదికత్తె మాదిరిగా నెత్తిన బుట్ట పెట్టుకొని పార్వతి ముఖంలోకి చూచి ఇలా చెపుతాడు.

“ఎరకోయమ్మ ఎరుక
గోవిందనాథ ఎరుక” ॥2॥ ॥ఎరుకో॥
కమేల స్వామి ఎరుక
ఎరుక చెప్పెదనమ్మ పిరికితనం లేక
నేను నిన్నటిదాన్ని కానేకాను
పూర్వం సోది చెప్పేదాన్ని నేను
ఉన్నది లేనిది...ఆ ఆ! అన్నిట్లో మెప్పించే ఆది ఎరుకలసానిని
॥ఎరుకలసామి॥

ఎరుకల వృత్తి సోది ఒక పరిశీలన అనే అంశం నేను పి.హెచ్‌డి అంశంగా ప్రణాళికను నిర్ధారించుకొన్నాను. దానికి సంబంధించిన పరిశోధన ప్రణాళిక ఈ విధంగా ఉంటుంది.

1) ఎరుకల జాతి పుట్టుక–జీవన విధానం
2) ఎరుకల మహాపురుషుల పురాణ గాథలు–సమీక్ష
3) తెలంగాణాలో ఎరుకల కళాకారులు, సోది కావ్యాలు
4) ఎరుకల వృత్తి పరిక ముగ్గులు కళాకారుల పరిచయం
5) ఎరుకల వృత్తి–సోది సాహిత్య సమగ్ర పరిశోధన

**ముగింపు:**

అనుబంధం: 1.

అనుబంధం: 2.